TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 సంచిక : 346 బుధవారం 23-07-2025 ఎడిటర్ : ముఖేష్ వీరంటి పేజీలు: 2 వెల : 5 రూ/.

## గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

హైదరాబాద్, జూలై 22:



రాష్ట్రంలో కల్లుగీత కార్మికులకు చెల్లించాల్సిన ఎక్స్‌గ్రేషియా నిధులను వెంటనే విడుదల చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మంగళవారం డిమాండ్ చేశారు. గీత కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం హామీలు ఇస్తుందే తప్ప నిధులు విడుదల చేయడం లేదని ఆయన విమర్శించారు. విధి నిర్వహణలో చాలా మంది గీత కార్మికులు ప్రమాదాల బారిన పడ్డారని తెలిపారు. వీరిని ఆదుకునేందుకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.12.96 కోట్ల ఎక్స్‌గ్రేషియా నిధుల విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. తక్షణమే సీఎం స్పందించి గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నిధులు విడుదల చేయాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు.

## మంత్రుల ఫోన్లూ ట్యాపింగ్

### అంతా సీఎం రేవంత్ కనుసన్నల్లోనే: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, జూలై 22:** బీఆర్ఎస్ కీలక నేతలతోపాటు రాష్ట్ర మంత్రుల ఫోన్లనూ సీఎం రేవంత్ రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. మంత్రుల ఫోన్ ట్యాపింగ్ విషయమై సౌత్‌ఫస్ట్ పత్రిక నిజాలు బయట పెట్టిందని ఆయన చెప్పారు. సీఎం తానే తప్పు చేస్తూ బీఆర్ఎస్ హయాంలో ఫోన్ ట్యాపింగ్ చేశారని బుకాయిస్తున్నారని వ్యాఖ్యానించారు. సీఎం కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతోందని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేయకుంటే ఇద్దరు మంత్రులు సరదాగా ఫోన్‌లో మాట్లాడుకున్న విషయం ఆయనకెలా తెలిసిందని ప్రశ్నించారు. సీఎం తన వద్దకు ఒక మంత్రిని పిలిపించుకుని ఆయన సంభాషణపై క్లాస్ తీసుకున్నారని ఆరోపించారు. బీజేపీ అండతో పోలీసులతో కాకుండా ప్రైవేటు ఏజెన్సీలతో పెగాసస్ సాఫ్ట్‌వేర్ వాడుతూ ముఖ్యుల ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారని ప్రవీణ్ కుమార్ చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా రాష్ట్రంలోని బీఆర్ఎస్, అధికార కాంగ్రెస్ నేతల ఫోన్లను ట్యాప్ చేస్తోందని, ఇందులో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా కూడా భాగస్వాములేనని అనుమానం కలుగుతోందన్నారు.

## బీజేపీది బీసీ వ్యతిరేక నైజం



హైదరాబాద్, జూలై 22:

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు సాధ్యం కాదనే బీజేపీ వ్యాఖ్యలతో ఆ పార్టీ బీసీ వ్యతిరేక నైజం బయటపడిందని పలువురు కాంగ్రెస్ నేతలు విమర్శించారు. రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే రిజర్వేషన్లు ఎందుకు అమలు కావో చూస్తామని సవాల్ విసురుతున్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చడం అసాధ్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఢిల్లీలో చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నేతలు మండిపడ్డారు. గతంలో తమిళనాడులో రిజర్వేషన్ల పెంపుదల సాధ్యమైనపుడు తెలంగాణలో ఎందుకు కాదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.



# పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు!

**హైదరాబాద్, జూలై 22:** రాష్ట్రవ్యాప్తంగా పట్టణాల్లో కూడా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాల్లో మొదటి దశ కింద ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ కొలిక్కి రావడంతో తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. పట్టణాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించిన కార్యాచరణపై మంగళవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై దృష్టి సారించామన్నారు. పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసిస్తున్న చోటే జీ౦3 విధానంలో ఇళ్లను నిర్మించి ఇచ్చేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ స్థలాలతో పాటు ప్రైవేటు వ్యక్తులకు చెంది.. పేదల ఆధీనంలో ఉన్న స్థలాలు, కబ్జాకు గురైన ప్రాంతాలను కూడా గుర్తించాలన్నారు. సాధ్యమైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రతి జిల్లా కలెక్టర్ ఒక ప్రత్యేక అధికారిని నియమించుకోవాలని సూచించారు. పట్టణాల్లోని అసెంబ్లీ స్థానాల పరిధిలో ఉన్న జనాభాను దృష్టిలో ఉంచుకుని అదనంగా ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 166 మురికివాడల్లో సుమారు 42,432 మంది నివసిస్తున్నారని వెల్లడించారు. హైదరాబాద్ జిల్లాలో 106, సంగారెడ్డిలో 5, మేడ్చల్ మల్కాజిగిరిలో 12, రంగారెడ్డిలో 26 మురికివాడల్లో సర్వే నిర్వహించి.. పేదలు 25,501 కచ్చా ఇళ్లలో ఉంటున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్ని మురికివాడల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది జీ౦3 విధానంలో ఎన్ని ఇళ్లను నిర్మించవచ్చు అనే అంశాలపై ఈ నెలాఖరులోగా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. అలాగే ఈ 4 జిల్లాల్లో పరిధిలో కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి హైదరాబాద్ పరిధిలో ఉంటున్నవారెవరూ వెళ్లడం లేదని, ఫలితంగా 30 వేలఇళ్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇల్లు దక్కినా, అక్కడికి వెళ్లని వారికి నోటీసులు జారీ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను పూర్తిచేయాలని, అన్ని మౌలిక వసతులూ కల్పించి, మిగిలిపోయిన ఇళ్ల కేటాయింపులను ఆగస్టు నెలాఖరులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం హౌసింగ్ కాలనీల తనిఖీ కోసం రూపొందించిన యాప్‌ను మంత్రి పొంగులేటి ఆవిష్కరించారు.

**తొలి దశలో జీహెచ్ఎంసీ పరిధిలో అమలు**
**పేదలు నివసిస్తున్న చోటే జీ౦3 పద్ధతిలో నిర్మాణం**
**4 జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి సమీక్ష**
**అవసరమైన స్థలాలను గుర్తించాలని ఆదేశం**
**గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే పథకం తొలిదశ కొలిక్కి**

## నేడు యూకే పర్యటనకు ప్రధాని మోదీ




న్యూఢిల్లీ, జూలై 22:

ప్రధాని మోదీ బుధవారం యూకే పర్యటనకు వెళ్లనున్నారు. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై అధికారికంగా సంతకం చేయడం, రక్షణ, భద్రతా రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను విస్తరించుకునే చర్యల్లో భాగంగా ప్రధాని మోదీ యూకేలో పర్యటించనున్నారని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. ఈ పర్యటనలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో మోదీ భేటీ కానున్నారని చెప్పారు. ఈ పర్యటనకు మోదీతో పాటు కేంద్ర వాణిజ్య మంత్రి గోయల్ కూడా వెళ్లనున్నారు. బ్రిటన్ పర్యటన ముగిసిన అనంతరం మోదీ అటు నుంచి నేరుగా మాల్దీవుల పర్యటనకు వెళ్లనున్నారు.

## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

**సాయంత్రం సోనియాగాంధీతో భేటీ**
**సుదీర్ఘకాలం తరువాత కలుస్తున్న సీఎం**



హైదరాబాద్, జూలై 22

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంపై పార్టీ అధిష్టానంతో చర్చించనున్నారు. అలాగే రిజర్వేషన్ల పెంపు, ఆవశ్యకతను తెలుపుతూ ఇండి కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. సాయంత్రం 5 గంటలకు ఏఐసీసీ కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని పరిస్థితులు, సామాజిక వర్గాల వారీ వివరాలను ఎంపీలకు వివరించనున్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించుకుని కేంద్రానికి పంపిన రెండు బీసీ బిల్లులను ఆమోదించేలా పార్లమెంటులో చర్చ పెట్టాలని ఎంపీలను కోరనున్నారు. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని కూడా కలిసి ఈ అంశంపై మాట్లాడనున్నట్టు సమాచారం. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం సాయంత్రమే సోనియా గాంధీని కలవనున్నారు. సుదీర్ఘకాలం తరువాత ఆమెను సీఎం కలుస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. చివరిగా గత ఏడాది మార్చిలో సోనియాను కలిసిన రేవంత్‌రెడ్డి.. మళ్లీ ఇన్నాళ్ల తరువాత కలుస్తున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టాక సోనియాతో రేవంత్ భేటీ అవుతుండడం మూడోసారి మాత్రమే కావడం గమనార్హం. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై ఆమెతో చర్చించనున్నట్లు సమాచారం.

## బీసీ రిజర్వేషన్, డిక్లరేషన్ అంతా బోగస్



హైదరాబాద్, జూలై 22:

బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలు, బీసీ డిక్లరేషన్ అంతా బోగస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మంగళవారం మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో పార్టీ బీసీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో కాంగ్రెస్ తెచ్చే చట్టం ఆమోదం పొందదని తెలిసినా, ఆర్డినెన్స్ పేరుతో కొత్త నాటకానికి తెరలేపిందన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీనీ అమలు చేయలేదని మండిపడ్డారు. బీసీలను మోసం చేయాలన్న దురాలోచనతో ఇప్పుడు కోర్టులు, చట్టపరమైన నిబంధనలు చూపిస్తూ తప్పించుకోవడానికి ప్రయత్నిస్తోందన్నారు. అప్పుడే పుట్టిన శిశువులు, బాలింతల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ కిట్లను పంపిణీ చేసిందని.. రేవంత్ సర్కారు దురుద్దేశంతోనే వాటిని నిలిపివేసిందని కేటీఆర్ మండిపడ్డారు. గురువారం తన జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురికి ఆయన కేసీఆర్ కిట్లను అందజేశారు.

# కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ!

**2018-19లో 199.15 కోట్ల విరాళాలపై పన్ను మినహాయింపు విషయంలో చుక్కెదురు**
**గడువు ముగిశాక రిటర్న్స్ దాఖలు చేశారు**
**తద్వారా ఐటీ చట్టాన్ని పార్టీ ఉల్లంఘించింది**
**ఆదాయపన్ను అప్పిలేట్ ట్రైబ్యునల్ వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ, జూలై 22:** పార్టీ విరాళాలకు సంబంధించి పన్ను మినహాయింపు విషయంలో కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 2018-19 ఆర్థిక సంవత్సరానికిగాను విరాళాల రూపంలో వచ్చిన రూ.199.15 కోట్ల ఆదాయంపై పన్ను మినహాయింపును ఇవ్వాలంటూ కాంగ్రెస్ పార్టీ చేసిన అప్పీలును ఆదాయపన్ను అప్పిలేట్ ట్రైబ్యునల్ (ఐటీఏటీ) తోసిపుచ్చింది. ఆ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఐటీ రిటర్న్‌ను 2018 డిసెంబరు 31లోపు దాఖలు చేయాల్సిందని, అయితే కాంగ్రెస్ పార్టీ గడువు ముగిసిన తర్వాత 2019 ఫిబ్రవరి 2న దాఖలు చేసిందని ఐటీఏటీ గుర్తుచేసింది. గడువు ముగిసిన తర్వాత రిటర్న్స్ దాఖలు చేయడం ద్వారా ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 13-ఏలో నిబంధనలను కాంగ్రెస్ పార్టీ ఉల్లంఘించిందని, తద్వారా పన్ను మినహాయింపు పొందే అవకాశం లేదని ఐటీఏటీ తేల్చిచెప్పింది. సెక్షన్ 13-ఏలోని 139 (4బీ) ప్రకారం రాజకీయ పార్టీలు విరాళాల రూపేణా వచ్చిన ఆదాయంపై పన్ను మినహాయింపు పొందాలంటే తప్పనిసరిగా గడువు తేదీ లోపల రిటర్న్‌ను దాఖలు చేయాల్సి ఉంటుంది. అలాగే.. ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 12-ఏ కింద స్వచ్ఛంద సంస్థలకు ఆలస్యంగా రిటర్న్స్ దాఖలుకు అవకాశం ఇస్తున్న విధంగానే పార్టీకీ ఇవ్వాలంటూ కాంగ్రెస్ చేసిన అప్పీలును ఐటీఏటీ తోసిపుచ్చింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో పార్టీ రూ.14.49 కోట్లను నగదు రూపంలో సేకరించిందని.. వీటిలో చాలామటుకు దాతకు రూ.2వేల చొప్పున పరిమితికి మించి స్వీకరించడం ద్వారా ఐటీ నిబంధనలను ఉల్లంఘించిందని ఐటీఏటీ పేర్కొంది.

## రాష్ట్ర సర్కారు వైఫల్యాలను ఎండగట్టండి

**నాయకులందరినీ కలుపుకొని వెళ్లండి**
**రాంచందర్‌రావుకు జేపీ నడ్డా దిశానిర్దేశం**



**న్యూఢిల్లీ, హైదరాబాద్, జూలై 22:** తెలంగాణలో పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని, నాయకులందరినీ కలుపుకుని వెళ్లాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎన్.రాంచందర్‌రావుకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ఢిల్లీకి వచ్చిన రాంచందర్‌రావు మంగళవారం జేపీ నడ్డాను పార్లమెంటులోని ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు.

# వచ్చే 3 రోజులు అతి భారీ వర్షాలు!

**పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్**
**తాండూరులో 11.18 సెం.మీ. వాన, దౌల్తాబాద్‌లో 10.68 సెం.మీ.**
**పలు కాలనీల్లో నీట మునిగిన ఇళ్లు**
**మళ్లీ తెరుచుకున్న శ్రీశైలం గేటు**

**హైదరాబాద్, జూలై 22:** ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాగల మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బుధవారానికి ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అలాగే నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గడచిన 24 గంటల్లో వికారాబాద్ జిల్లా తాండూరు, దౌల్తాబాద్, సంగారెడ్డి జిల్లా కంగ్టి, నల్గొండ జిల్లా ఆదిదేవులపల్లిలో అత్యధికంగా 10 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైనట్లు పేర్కొంది. అలాగే, రాష్ట్రంలోని 585 మండలాల్లో వర్షపాతం నమోదైనట్లు తెలిపింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మంగళవారం భారీ వర్షాలు కురిశాయి. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో రహదారులపై నీరు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు ఇక్కట్లు పడ్డారు. వికారాబాద్ జిల్లా తాండూరులో 11.18, దౌల్తాబాద్ మండలంలో 10.68, యాలాలలో 8 సెం.మీ. వర్షపాతం నమోదైంది. వికారాబాద్ జిల్లాలో భారీ వర్షానికి పలుచోట్ల వందలాది ఎకరాల పంటలు నీట మునిగాయి. తాండూరులో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం కావడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. పరిగి పట్టణంలోనూ లోతట్టు ప్రాంత కాలనీల్లో ఇళ్లలోకి నీరు చేరడంతో కాలనీవాసులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. రంగారెడ్డి జిల్లా చౌదరిగూడ మండల తహసీల్దార్ కార్యాలయంలోకి వర్షపు నీరు చేరి రికార్డులు తడిసిపోయాయి. మహబూబ్‌నగర్, ఖమ్మం ఉమ్మడి జిల్లాలతో పాటు నిర్మల్ జిల్లాలోనూ భారీ వర్షాలు పడ్డాయి. ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తలోడికి చెందిన చాప్లే ఏమాజీ(55) మంగళవారం పిడుగుపాటుతో మృతి చెందగా, ఆయన కుమారుడు అజయ్‌కు గాయాలయ్యాయి.



## అఖిల పక్షం ఆధ్వర్యంలో రామన్నపేట అసెంబ్లీ

# నియోజకవర్గ సాధన సమితి కమిటి ఏకగ్రీవ ఎన్నిక



యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జులై 22

రామన్నపేట మండల కేంద్రంలో మంగళవారం రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి అఖిలపక్ష సమావేశం ఈ సమావేశానికి పోతరాజు శంకరయ్య అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా హాజరైన గౌరవ అధ్యక్షులు రెబ్బసు రాములు ,అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని, అడ్డంకులు రావడం సహజమని, ఆశయం గొప్పదైనప్పుడు ఎలాంటి అడ్డంకులు ఆపలేవని, నియోజకవర్గాన్ని సాధించాలనే ఆకాంక్ష, ఆశయమే ముఖ్యంగా పోరాటాన్ని సాగిస్తామని తెలియజేసారు. ఈ సందర్భంగా రామన్నపేట నియోజకవర్గ సాధన కోసం అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఏర్పడిన కమిటీని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా నకిరెకంటి మొఘలయ్య, రెబ్బసు రాములు, అధ్యక్షులుగా బొడ్డుపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శులుగా కంభంపాటి శ్రీనివాస్ గౌడ్, బండ మధుకర్ రెడ్డి, గౌరవ సలహాదారులు వీరమల్ల రామనర్సింహ గౌడ్, పరిటాల రవి గౌడ్, పోతరాజు శంకరయ్య, గంగాపురం యాదయ్య,ఉపాధ్యాక్షులుగా తాటిపాముల కృష్ణ గౌడ్, కూనూరు కృష్ణ గౌడ్, యండీ.ఫజల్, బందెల అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్లు గా ఎస్కే చాంద్, ఎర్ర రమేష్ గౌడ్, యాదాసు లక్ష్మణ్, వరికల్లు గోపాల్, సహాయ కార్యదర్శులుగా బత్తుల సత్తయ్య, జినుకల నాగరాజు, శ్రీరామోజు నర్సింహ్మా చారి, ఏలూరి రవి, గడ్డం యాదగిరి, ప్రచార కార్యదర్శులుగా జెట్టి శివప్రసాద్, నకిరెకంటి గణేష్, వీరమల్ల ముత్తయ్య, సోషల్ మీడియా ఇన్ చార్జ్ గా నోముల శంకర్, ప్రత్యేక హ్వానితులుగా ముక్కాంల దుర్గయ్య, బొక్క మాధవరెడ్డి, కోశాధికారులుగా బొడ్డు శంకరయ్య, నల్లా వెంకట్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పెండెం రవీందర్, బొడ్డుపల్లి కాడయ్య, సిల్వేరు తిరుమలేశ్, సిల్వేరు సంజీవ, దండుగుల రాములు, మేడి మల్లేష్, మిర్యాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ పండుగల చేయాలి

**- ప్రతి పేదోడి ఇంట్లో సన్న బియ్యం - నిరుపేదల కుటుంబాల్లో ఆనందం**

**- రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ - కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి**

**తొవ్వ,కేసముద్రం,జూలై 22:**

ప్రతి గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ పండుగల చేయాలని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధి రైతు వేదికలో మంగళవారం నూతన ఆహార భద్రత రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై ఆయన చేతుల మీదుగా ఆహార భద్రత కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా రేషన్ కార్డుల కోసం నిరుపేద ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక బృహత్తర కార్యక్రమం పేద ప్రజల కళ్ళల్లో ఆనందం నింపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని తలకు మించిన అప్పుల భారం ఉన్నా కూడా అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గుండెల్లో పెట్టుకోవాలని ఏ ప్రభుత్వాలు చేపట్టని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలకు మెరుగైన ప్రజా పాలన అందిస్తున్నది .దేశంలోనే వినూత్నంగా ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పేద ప్రజల ఆకలి తీర్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. రాష్ట్రంలో 21 కోట్ల పంట రుణమాఫీ, రైతు భరోసా,సన్నాలకు బోనస్ అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శలు చిమ్ముతున్నారని మండిపడ్డారు.




ప్రభుత్వం లోనే రేషన్ కార్డుల కల సహకారం అయ్యిందని పేర్కొన్నారు. ప్రజలు మంచి మనసుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఎమ్మార్వో జి.వివేక్, ఎంపీడీవో క్రాంతి, ఏపీఎం రాజీర్, ఆర్టిఏ మెంబర్ రావుల మురళి, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, మాజీ జెడ్పిటిసి బండారు వెంకన్న, సురేందర్, మార్కెట్ డైరెక్టర్లు ఆయూబ్ ఖాన్, వీరన్న, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు గొర్రె వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల ,గ్రామ శాఖల బాధ్యులు ,పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ గుడి విరాళం అందజేసిన లింగయ్య యాదవ్



**యాదాద్రి జిల్లా:వలిగొండ: తోవ్వ ప్రతినిధి : జులై 22**

వలిగొండ మండల పరిధిలోని ఆరూరు ఆవాస గ్రామం అప్పారెడ్డిపల్లి లోని శ్రీ ముత్యాలమ్మ తల్లి గుడి పునర్నిర్మాణం కోసం ఆరూరు గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షులు, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్త కసిరబోయిన లింగయ్య యాదవ్ 5001 రూపాయల విరాళం గుడి పునర్నిర్మాణ కమిటీకి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు జినుకల దానయ్య, పోలేపాక చెమ్మయ్య, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య, ఆవుల అంజయ్య, కసిరబోయిన నరసింహ, కసిరబోయిన మహేష్, ఎర్ర స్వామి, నిమ్మల బిక్షపతి, జక్కుల ఐలయ్య, మహేష్, కసిరబోయిన బుజ్జమ్మ, పిన్నింటి శేఖర్ రెడ్డి, సుక్క రామచంద్రం, లింగయ్య, రామచంద్రయ్య, గడ్డల కొమురయ్య, బత్తిని గోపి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- హత్య అవసర పరిస్థితుల్లోనే బయటకు వెళ్లాలి**

**- వ్యవసాయ బావులు దగ్గరకు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలి,**

**- వర్షంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేయరాదు,**

**- సిరోలు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్,**




**తొవ్వ న్యూస్ ప్రతినిధి కురవి జూలై 22,**

మహబూబాద్ జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిరోలు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గాంధ్ర సంతోష్ అన్నారు. మంగళవారం సిరోలు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన తొవ్వ దినపత్రిక ప్రతినిధితో చరవాణి లో మాట్లాడుతూ హైదరాబాద్ వాతావరణ శాఖ వారు మహబూబాద్ జిల్లాకు భారీ వర్షం నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించడంతో సీరోలు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు. అత్యవసర ప్రయాణాలు ఉంటేనే ప్రయాణం చేయాలని అన్నారు. రైతులు వ్యవసాయ బావులు దగ్గరకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని వర్షం పడేటప్పుడు మోటార్ల దగ్గర స్టార్టర్ల పెట్టెను ముట్టుకోవద్దని రైతులకు సూచించారు. భారీ వర్షం లో ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేయవద్దని ద్విచక్ర వాహనదారులకు తెలిపారు. మట్టి గోడలు ఉన్న ఇండ్లలో ఉండకుండా ఉండటం మంచిదని వర్షం పడేటప్పుడు భారీ వృక్షాల కింద నిలబడటం మంచిది కాదని పిడుగులు పడే అవకాశం ఉంటుందని అన్నారు. వర్షంలో ప్రయాణించేటప్పుడు ఆపద జరిగిన సమయంలో పోలీస్ స్టేషన్ కు కాని, 100 కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. పశువులను మేతకు తీసుకువెళ్లే కాపర్లు పొలాల్లో విద్యుత్ వైర్లు తెగిపడి ఉంటే పోలీస్ స్టేషన్ కు గాని విద్యుత్ సిబ్బందికి గాని సమాచారం అందించగలరని ఆయన సూచించారు. తెగిపడి ఉన్న విద్యుత్తు వైర్ల వైపు పశువులు, పశువుల కాపర్లు వెళ్లకుండా ఉండాలని ఆయన హెచ్చరించారు. ప్రజలకు ఏ ఆపద వచ్చిన పోలీసులు క్షణాల మీద వచ్చి ప్రజలకు రక్షణ కల్పించడమే బాధ్యతని ఆయన అన్నారు.

## డోన్ బోస్కో హై స్కూల్‌లో ఘనంగా బోనాలు, ఆషాడ మాస మెహందీ వేడుకలు



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి:జులై 22**

రామన్నపేట డోన్ బోస్కో పాఠశాలలో ఆషాడ మాస సందర్భంగా బోనాల పండుగ మరియు మెహందీ ( గోరింటాకు) కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోతరాజు వేషాలు వేశారు. విద్యార్థినిలు బోనాలు ఎత్తుకొని మరియు ఆడ పిల్లలు గోరింటాకు పెట్టుకొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ పీజీవీ చిట్టి బాబు,అకాడమిక్ డైరెక్టర్ పి జనార్దన రావు ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, స్కూల్ టీచర్స్ ,జి నవీన్ కుమార్, సయ్యద్ ఖదీర్, హీన, బి .విజయలక్ష్మి, హిరణ్మయి, మత్యగిరి, సుజాత, శ్రీకాంత్, జోజప్ప, సునీత,వెంకట్ కాంబ్లె, మహా లక్ష్మి, సుమ,జువేరియా, మాధవి,విజయ్ కుమార్, శ్రీలత, అశ్విని, రేష్మ , వెంకన్న, లింగస్వామి, శ్రీరాం, నర్సయ్య, లక్ష్మి ,అండాలు, సబిత మరియు స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## బిజెపి మంచాల మండల నూతన కమిటీ ఎన్నిక

**తోవ్వ. ఇబ్రహీంపట్నం, జులై 22**



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలంలో బీజేపీ నూతన కమిటీని మంగళవారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆదేశమేరకు ప్రకటించారు, మంచాల మండల అధ్యక్షుడు నుకం విజయ్ కుమార్ (రాజు) ముదిరాజ్ మండల ప్రధాన కార్యదర్శి వేదిరే. జగదీశ్వర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కారింగు రాజు గౌడ్ ఉపాధ్యక్షులు: యాట రమేష్ ముదిరాజ్ నర్ల కృష్ణ యాదవ్ పోలగోని రాజేశ్వరి దేవర నాయక్ కోశాధికారి గా గంట నరసింహారెడ్డి ఎంపిక చేసినట్టు పార్టీ నాయకుల ంప్రకటించారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**తన కుమారుడి జ్ఞాపకార్థంగా హెల్మెట్ బహుకరణ**

తొవ్వ, ప్రతినిధి, చెన్నారావుపేట, జూలై 21:



చె న్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన అరెల్లి రోహిత్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. కావున రోహిత్ వాళ్ళ నాన్న అరెల్లి శ్యామసుందర్ గ్రామంలో ఉన్న యువకులకు తన కుమారుడి జ్ఞాపకార్థం గా ఈరోజు రోహిత్ 18 పుట్టినరోజు సందర్భంగా హెల్మెట్ లు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ బంధువులు. స్నేహితులు పాల్గొన్నారు

## ప్రోటోకాల్ మరచిన అధికారులు

తొవ్వ,కేసముద్రం, జూలై 22:



ఆహార భద్రత కార్డుల కొత్త రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం మంగళవారం మండల కేంద్రంలో జరిగింది. రెవెన్యూ అధికారులు సభ వేదిక వద్ద ప్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ ప్లెక్సీ పై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోటోలు ఉన్నాయి.స్థానిక పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం ఫోటో లేకపోవడం గమనార్హం. కావాలని అధికారులు ఎంపీ ఫోటో పెట్టలేదా లేక మరచి పోయారా తెలవాల్సి ఉంది.ఎంపీ ఫోటో లేకపోవడంతో అయన అభిమానులు, ఎంపీ వర్గీయలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ప్రోటో కాల్ తెలియదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా ఎంపీ ఫోటోనే మరచిన అధికారులు ఇక సామాన్య ప్రజల సమస్యలు పరిష్కరిస్తారని ప్రశ్నిస్తున్నారు.

## ప్రమాదకరంగా ఉన్న సైడ్ కాలువపై కప్పు వెంటనే నిర్మించాలి

**గ్రామ యువ నాయకుడు శ్రీరాముల రవి**

**తొవ్వ జులై 22 సంస్థాన్ నారాయణపూర్ :**



సంస్థాన్ నారాయణపురం మండలం వావిళ్లపల్లి గ్రామ బస్టాండ్ పక్కన ఉన్నసైడ్ కాలువపై కప్పువెంటనే నిర్మాణం చేసి ప్రమాదాలను అరికట్టాలని గ్రామ యువ నాయకుడు శ్రీరాముల రవి అధికారులకు విజ్ఞప్తి చేశారు . బుధవారం అయన తొవ్వ ప్రతినిధి తో మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా సైడ్ కాలువ నిర్మాణం జరుపాలని వాహనాలు,చిన్నపిల్లలు, వృద్ధులు ప్రమాద బారినా పడే అవకాశం ఉందని .ఈ సమస్యపై ఇప్పటికే సంబంధిత అధికారులను కోరాం అని త్వరగా స్పందించి పనులు ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్‌కు సిపిఎం నివాళి



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూలై 22**

కేరళ మాజీ ముఖ్యమంత్రి కమ్యూనిస్టు దిగ్గజం విఎస్ అచ్యుతానందన్ మరణించిన సందర్భంగా మంగళవారం రామన్నపేట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వి ఎస్ చిత్రపటానికి పూలమాలవేసి సిపిఎం నాయకులు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ దేశంలో ప్రజారంచకమైన పాలనకు కమ్యూనిస్టు ప్రభుత్వాలకు చుక్కాణిగా ఉన్న కేరళ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసి, దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నాయకుల్లో అగ్రగన్యులుగా ఉన్న విఎస్ అచ్చుతానందన్ మరణం సిపిఎం ప్రజా పోరాటాలకు తీరని లోటు అని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో జైలు జీవితాన్ని గడిపి దేశంలో అనేక ప్రజా పోరాటాలకు సారథ్యం వహించిన వి ఎస్ దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. అచ్యుతానందన్ పోరాట స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు,బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,నాయకులు నీల ఐలయ్య, గంటెపాక శివకుమార్, ఎర్ర రవీందర్, మునికుంట్ల లెనిన్, చానకొండ వెంకటేశ్వర్లు, చానకొండ రామచంద్రం, పల్లె సత్యం, గునుగుంట్ల సత్యనారాయణ, పొన్న ఉప్పలయ్య, గుణగంటి మల్లేశం, తరిగొప్పుల వెంకటరెడ్డి, తుర్కపల్లి నరేష్, పొట్లచెరు నాగయ్య, నేమానంది లింగయ్య, జల్లెల మల్లేశం, పల్లె బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన

# చెన్నారావుపేట బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి సాదు నర్సింగరావు

**తొవ్వ, ప్రతినిధి, చెన్నారావుపేట, జూలై,22:**

ఇటీవల బిఆర్ఎస్ పార్టీ చెన్నారావుపేట మండల కమిటీలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిగారు నాపై నమ్మకం ఉంచి పార్టీ మండల కార్యదర్శిగా నియమించినందుకు నేడు వారిని స్థానిక నాయకులతో కలిసి పుష్పగుచ్ఛమిచ్చి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి ఇచ్చినా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారికి అలాగే మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న, అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి, మాజీ ఎంపిపి జక్కా అశోక్ మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ మరియు మండల నాయకులు అందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారిని కలిసిన వారిలో నాతోపాటు చెన్నారావుపేట గ్రామ ఎస్ సి సెల్ అధ్యక్షుడు నర్మెట సాంబయ్య చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ జంగిలి రాజు,



12వ మాజీ వార్డు సభ్యులు జంగిలి సదయ్య నాయకులు పసునూరి యాకోబ్, సింగిరెడ్డి అనిల్, జంగిల్ కిరణ్, బారపాక నవీన్ తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్సై జి .మురళీధర్ రాజ్,

**తొవ్వ,కేసముద్రం ,జూలై 22:**



మహబూబాద్ జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మురళీధర్ రాజ్ అన్నారు. మంగళవారం మీడియాతో ఎస్ఐ మాట్లాడుతూ హైదరాబాద్ వాతావరణ శాఖ వారు మహబూబాద్ జిల్లాకు భారీ వర్షం నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించడంతో కేసముద్రం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు. అత్యవసర ప్రయాణాలు ఉంటేనే ప్రయాణం చేయాలని అన్నారు. రైతులు వ్యవసాయ బావులు దగ్గరకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని వర్షం పడేటప్పుడు మోటార్ల దగ్గర స్టార్టర్ల పెట్టెను ముట్టుకోవద్దని రైతులకు సూచించారు. భారీ వర్షం లో ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేయవద్దని ద్విచక్ర వాహనదారులకు తెలిపారు. మట్టి గోడలు ఉన్న ఇండ్లలో ఉండకుండా ఉండటం మంచిదని వర్షం పడేటప్పుడు భారీ వృక్షాల కింద నిలబడటం మంచిది కాదని పిడుగులు పడే అవకాశం ఉంటుందని అన్నారు. వర్షంలో ప్రయాణించేటప్పుడు ఆపద జరిగిన సమయంలో పోలీస్ స్టేషన్ కు కాని, 100 కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. పశువులను మేతకు తీసుకువెళ్లే కాపర్లు పొలాల్లో విద్యుత్ వైర్లు తెగిపడి ఉంటే పోలీస్ స్టేషన్ కు గాని విద్యుత్ సిబ్బందికి గాని సమాచారం అందజేయాలన్నారు.తెగిపడి ఉన్న విద్యుత్తు వైర్ల వైపు పశువులు, పశువుల కాపర్లు వెళ్లకుండా ఉండాలని, ప్రజల రక్షణే మా రక్షణగా పనిచేస్తామని పేర్కొన్నారు.

# రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియబీ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**యాదాద్రి జిల్లా: రామన్నపేట :తోవ్వ ప్రతినిధి: జూలై 22**

రామన్నపేట మండలానికి సంబంధించిన నూతన రేషన్ కార్డులు ,కళ్యాణ లక్ష్మి చెక్కులు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంగళవారం రామన్నపేట మండల కేంద్రంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వాలన్న ఆలోచన ఎందుకు రాలేదని అన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు సన్న బియ్యం పెట్టాలన్న స్తోమత ఎందుకు రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. రైతులకు 500 రూపాయల బోనస్, సన్న బియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ ఇలాంటి పథకాలు ఇందిరమ్మ రాజ్యం లోనే సాధ్యం అయినాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో లాల్ బహుదూర్, ఎంపీడీవో రాములు, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నాగరాజు, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజా రెడ్డి, పున్న జగన్మోహన్, తాటిపాముల శేఖర్ గౌడ్, పున్న రమేష్ ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ ,గోదాసు శిరీష పృథ్వీరాజ్ ,మారేపల్లి మల్లారెడ్డి, మాడూరి జ్యోతి రామచంద్రరావు, గాదే శోభ రాణి, అప్పం లక్ష్మీనర్సు ,తిమ్మాపురం మహేందర్‌రెడ్డి ,ఎండి రేహాన్, పూస బాల నరసింహ, గుత్తా నరసింహారెడ్డి ,బత్తుల కృష్ణ గౌడ్, బొడ్డు సురేందర్ రావు ,కూనూరు సాయికుమార్ గౌడ్, గోదాసు శ్రీమన్నారాయణ, బొక్క పురుషోత్తం రెడ్డి, ఉప్పు ప్రకాష్, కడమంచి సంధ్య, కొమ్ము శేఖర్, కోట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్త సీత వెంకన్న భార్య భవాని మృతి పార్టీకి తీరని లోటు

## మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్

**తొవ్వ, నెల్లికుదురు, జులై 22**

మండలంలోని కాచికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త సీత వెంకన్న సతీమణి సీత భవాని మృతి పార్టీకి తీరనిలోటని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాచికల్ గ్రామానికి చెందిన సీతా భవాని అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందగా విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే మంగళవారం స్వగృహానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,



డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గూగుల్ భాస్కర్ నాయక్, మండల నేతలు ఇట్టె దేవేందర్ రెడ్డి, ఆకుతోట సతీష్, పాశం వీరయ్య, సారం పెల్లి వెంకటరెడ్డి, గట్టు సుధాకర్ గౌడ్, మద్దెల యాదగిరి గౌడ్, ఉపేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# కొత్త రేషన్ కార్డులతో పేదల ఆశలు చిగురింపు: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి




**తొవ్వ,జూలై 22. చౌటుప్పల్:**

కొత్త రేషన్ కార్డులతో పేదల ఆశలు చిగురుంపచేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బి.ఆర్.కె కన్వెన్షన్ హాల్లో నూతన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెళికంటి సత్యంతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యారెంటీలు ఒక్కొక్కటి అమల్లోకి వస్తాయి అని. ఏదైనా పక్షాన కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. నిరుపేదలకు ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందని వివరించారు. త్వరలోనే పింఛన్లు మంజూరు చేయిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొన్నారు.

# చేనేత పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: శైలజ రామయార్

**(చౌటుప్పల్ జులై 22):**

తెలంగాణ చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణంలో పద్మావతి ఫంక్షన్ హాల్ నందు మంగళవారం తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికులకు అమలు చేస్తున్న నేతన్న భరోసా, భద్రత, పొదుపు మరియు రుణమాఫీ పథకాలపై అవగాహన సదస్సుకు చేనేత, జౌళి మరియు హస్తకళల శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయర్ ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేతన్న భరోసా పథకం యొక్క విధివిధానాలను వివరిస్తూ చేనేత కార్మికుడు సంవత్సర కాలంలో కనిష్టంగా నాలుగు వార్పులు అనగా 28 చీరలు నేసి వాటిపై తెలంగాణ హ్యాండ్లూమ్ ముద్ర అంటించి సహాయ సంచాలకులు కార్యాలయానికి అందజేసినట్లయితే ప్రతి చేనేత కార్మికుడికి రూ 18వేలు అనుబంధ కార్మికులకు రూ 6వేలు చొప్పున వారి ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా రుణమాఫీ,నేతన్న భద్రత గురించి అవగాహన సదస్సులో వివరించారు. ఈ సదస్సుకు చేనేత జౌళి శాఖ అదనపు సంచాలకులు బి. శ్రీనివాస్ రెడ్డి , సంయుక్త సంచాలకులు ఇందుమతి , రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మ, యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ సంచాలకులు శ్రీనివాస్ మరియు నల్లగొండ జిల్లా సహాయ సంచాలకులు ద్వారక మరియు డివోలు, ఎ.డి.ఓ లు, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మండల ప్రజలకు

# త్రాగు,సాగునీరు అందించాలి

## నెలికంటి సత్యం

**(చౌటుప్పల్ జులై 22)**

చౌటుప్పల్ మండలానికి త్రాగు,సాగునీరు అందించే ప్రాజెక్టులను వెంటనే పూర్తిచేసి మండల ప్రజలకు త్రాగు, సాగు నీరు అందించాలని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు.మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాదుకు అతి దగ్గరలో ఉన్న చౌటుప్పల్ మున్సిపాలిటీలో త్రాగునీరు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా చౌటుప్పల్ కేంద్రంలో పైలాన్ ఏర్పాటుచేసిన మండలంలోని పైప్ లైన్ వేయలేదన్నారు 2011 సంవత్సరం జనాభా దృష్టిలో పెట్టుకొని చౌటుప్పల్ మున్సిపాలిటీ 30వేలు జనాభాను దృష్టిలో పెట్టుకొని అప్పుడు నీటి కేటాయింపు చేశారని ఇప్పుడు చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఒక లక్ష జనాభా ఉందని ఈ జనాభా ప్రకారం నీటిని సరఫరా చేయాలని కోరారు. అదేవిధంగా చౌటుప్పల్ మండలంలో పిలాయిపల్లి కాలువ ద్వారా కొన్ని గ్రామాలకు సాగునీరు అందుతున్న లక్కారం, తంగడపల్లి, మల్కాపురం, నాగారం, పీపల్ పహాడ్, కైతాపురం. చెరువులకు నీరు మళ్ళించే డిండి ప్రాజెక్టు వెంటనే పూర్తి చేసి ఈ చెరువులను కృష్ణా జలాలతో నింపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, బదుల సుధాకర్, రోండీ నరసింహ, కొండూరు వెంకటేష్, నీలం బిక్షపతి, దాసరి అంజయ్య, కాకి పాండు, బోయ మంకులు, దాసరి కృష్ణ, దాసరి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ హై స్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు

**(చౌటుప్పల్ జులై 22):**

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని నారాయణ హై స్కూల్లో ఆశాడ మాస బోనాల వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బోనాలు ఎత్తుకొని పోతురాజుల విన్యాసాలతో కట్ట మైసమ్మ గుడి వరకు ఊరేగింపు గా వెళ్లి అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా హై స్కూల్ ఏ జి ఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతికలే బోనాలు అని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని, అందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నవనీత, ఏవో బాతరాజు వెంకటేష్, డీన్ వెంకన్న , కోఆర్డినేటర్ దివ్య, వైస్ ప్రిన్సిపల్ ప్రసన్న సబితా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం నిరంకుశత్వంపై గలమెత్తిన కవి దాశరథి

**దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవాలు**

**చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన**

**ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్య**



మిర్యాలగూడ, జులై 22

మిర్యాలగూడ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్ప గూడెం నందు దాశరథి కృష్ణమాచార్య శత జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ ఆంధ్ర మహాసభ కార్యకర్తగా తెలంగాణ ప్రాంత ప్రజల దోపిడీకి, అణిచివేతకు, పీడనకు వ్యతిరేకంగా నిజాం నిరంకుశత్వంపై కలమెత్తిన కవి దాశరథి కృష్ణమాచార్య 19 సంవత్సరాల వయసులోనే నిజాం ప్రభుత్వం ఇందూరు జైలులో వేస్తే పండ్లు తోముకునే బొగ్గుతో జైలు గోడలపై నిజాం ప్రభువును ధిక్కరిస్తూ...ముసలి నక్కకు రాచరికం దక్కునే...మా నిజాము రాజు తరతరాల బూజు అంటూ... ధిక్కరించి తెలంగాణ ప్రాంత ప్రజలను చైతన్య పరిచిన కవి.నా గీతావళి ఎందాక ప్రయాణంబౌనో అందాక ఈ భూగోళంనకు అగ్గిపెట్టెదను..అని నిజామును దిక్కరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ కలం ద్వారా గలం ద్వారా ధిక్కార స్వరాన్ని వినిపించిన కవి దాశరథి కృష్ణమాచార్య ఇంత ధిక్కార స్వరాన్ని వినిపిస్తూ కూడా సినీ కవిగా ముసి ముసి నవ్వులు నవ్వుతూ చలాకి నవ్వులు రువ్వుతూ అఃటూ సినీ వినీల ఆకాశంలో వేగుచుక్కగా అద్భుత పాటలను రాసిన కవిగా కీర్తి పొందాడు. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవిగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతగా ఉన్న కృష్ణమాచార్యులను నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాధవి, శ్రీనివాసరెడ్డి, జలరాం, చంద్రకళ, రవికుమార్, రేణుక తదితరులు పాల్గొన్నారు

## నేటి విద్యాసంస్థల బంద్‌ను

# జయప్రదం చేయండి

**వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల పిలుపు**

**విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే**

**ప్రజా ప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తాం**




నాగర్ కర్నూల్,జులై 22

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యాలయం లక్ష్మణాచారి భవనం వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుమల ప్రేమ్ కుమార్,జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్లో కొట్టుమిట్టాడుతున్నాయని వర్షాకాలంలో వర్షం కురిస్తే చాలావరకు హాస్టల్ భవనాలు, పాఠశాల భవనాలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని వాటిని వెంటనే కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. 8,000 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పెండింగ్ లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని, విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను కట్టడి చేయాలని పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అనుమతి లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలను సీజ్ చేయాలని ప్రైవేట్ విద్యాసంస్థలలో షూ, టై, బెల్ట్, పాఠ్యపుస్తకాల దందా పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 23 న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని అంబేద్కర్ స్టాచ్ వద్ద బంద్ గోడపత్రికను ఆవిష్కరించి బంద్ ను జయప్రదం చేయవలసిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, జయప్రదం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

## అతిథి అధ్యాపకులకై దరఖాస్తుల ఆహ్వానం

కోరుట్ల,జులై 22



స్థానిక ప్రభుత్వడిగ్రీ కళాశాల కోరుట్లలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను వివిధ సబ్జెక్టులు బోధించుటకు అతిధి అధ్యాపకల కై అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్ల ప్రిన్సిపల్ నడి కట్ల సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్లలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్- 1, గణిత శాస్త్రము- 1 రసాయన శాస్త్రము 1. తెలుగు-1 చరిత్ర-1, డైరీ సైన్స్-1 భోదించుటకు అతిథి అధ్యాపకల అవసరం కలదని పేర్కొన్నారు. ఇందుకుగాను సంబంధిత సబ్జెక్టులలో పీజీ లో 5 శాతం మార్కులు ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. పిహెచ్డి/నెట్/సెట్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. బోధన అనుభవం సర్టిఫికెట్ గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హులైన అభ్యర్థులు జూలై 23-24 తేదీలలో ఎ ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు కళాశాల పని దినములలో తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్స్ జిరాక్స్ తో పాటు ప్రభుత్వ డిగ్రీ కోరుట్ల కళాశాలలో సమర్పించాలని తెలిపారు. జులై 25 వ తేదీన, శుక్రవారం రోజు ఉదయం 11.00 గంటలకు ప్రభుత్వడిగ్రీ కళాశాల కోరుట్ల లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించబడునని తమ ఒరిజినల్ సర్టిఫికెట్ తో పాటు హాజరుకావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు అకాడమిక్ కోఆర్డినేటర్ ఏ. లక్ష్మణ్ (9989738117). సంప్రదించగలరని పేర్కొన్నారు.

## యుజిసి నెట్ ఫలితాల్లో అర్హత సాధించిన

# గురుకుల కళాశాల అధ్యాపకురాలు

నాగర్ కర్నూల్,జులై 22



తెలకపల్లి మండల పరిధిలోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో తెలుగు అధ్యాపకురాలుగా పనిచేస్తున్న మదగౌని నవనీత మంగళవారం విడుదల చేసిన నేషనల్ ఎంట్రెన్స్ టెస్ట్ తెలుగు విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా అర్హత సాధించింది. 2019 జూనియర్ అధ్యకపురాలుగా నియమితులైన నవనీత ఈ సంవత్సరం నిర్వహించిన యుజిసి నెట్ ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నతనం నుండి కష్టపడే తత్వం ఉన్నందున ఎలాగైనా అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎగ్జామ్ కి అర్హత సాధించాలన్న ఆలోచనతో ముందుకు వెళుతున్న క్రమంలో భర్త తో పాటు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం సహకారంతో ఈ అర్హత సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ అర్హత సాధించిన నవనీత ను కళాశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# బీసీలపై బిజెపి నిజమైన వైఖరి బయటపడింది

## బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు

బషీర్బాగ్,జులై 22

బీసీల విషయంలో బిజెపి ద్వంద్వ ద్వంద్వ వైఖరికి పాల్పడుతుందని ,బీసీ ల పట్ల కపట ప్రేమ నటిస్తూ బీసీ లకు అన్యాయం చేస్తుందని బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు విమర్శించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో బిజెపి కాంగ్రెస్లు రెండు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని చిరంజీవిలు విమర్శించారు మంగళ వారం నాడు మధ్యాహ్నం హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ లో బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బీసీల లిస్టులో, కేంద్రంలోని ఓబీసీల జాబితాలో కూడా ముస్లింలు ఉన్నారు కదా! ఈ అంశంపై బీజేపీ ఎందుకు మాట్లాడదు అని ఆయన ప్రశ్నించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్రావు ఢిల్లీలో చేసిన ప్రకటనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని గత కొద్ది నెలల నుంచి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. బీసీల ఓట్లతో గద్దెరెక్కి కాంగ్రెస్ పార్టీ డ్రామాలాడుతుందని ఇక ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.ఒకవేళ బీసీల 42%రిజర్వేషన్లు తొమ్మిదో షెడ్యూల్లో పెట్టడం సాధ్యం కాదు అని అనుకున్నప్పుడు అసెంబ్లీలో బిజెపి శాసనసభ్యులు బిల్ కు ఎందుకు మద్దతు ఇచ్చారు ఇప్పుడు ఎందుకు యూ టర్న్ తీసుకుంటున్నారు



**ఎందుకు బీసీలపట్ల కక్షపూరిత వైఖరితో వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు**

జాతీయ బిసి కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ వి ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందు న్యాయపరమైన అంశాలు న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ఎన్నోసార్లు చెప్పామని అయిన పట్టించుకోలేదని విమర్శించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకి న్యాయం పరమైన అవగాహన లేదు, రాజ్యాంగ నిపుణులు కాదు పూర్తి అజ్ఞానంతో వ్యాఖ్యలు చేశారు అని అన్నారు. తమిళనాడులో 4 సార్లు అఖిలపక్ష సమావేశం, 3 సార్లు తీర్మానం చేసి రాజ్యసభ లోకసభ లో ఏకగ్రీవంగా ఆమోదం చేసి బీసీ రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పించడం జరిగిందని ఆయన వివరించారు. తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు తీవ్రంగా చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన లెక్కలు బహిరంగపరచకపోవడాన్ని సమాజాన్ని తప్పుదారి పట్టించిన ట్లేనని ఆయన అన్నారు. బి.ఆర్.ఎస్ వెలమలు, కాంగ్రెస్ రెడ్లు, బిజెపి బ్రాహ్మణులు బీసీలకు రిజర్వేషన్లు రాకుండా అడ్డుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. బిసి పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ బీజేపీ అధ్యక్షులు రామచంద్రరావు అపరిపక్వ ప్రకటనలు చేస్తున్నారని దమ్ముంటే బీసీ మేధావులు నాయకులతో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు చామకూర రాజు, కె.వి గౌడ్, చెన్నా శ్రీకాంత్, కిరణ్ కుమార్ గౌడ, శివ ముదిరాజ్, షామీర్పేట రాజేష్, దుర్గయ్య గౌడ్, ఎర్ర మాధ వెంకన్న, ఆయిలి వెంకన్న గౌడ్, అవ్వారు వేణు, బైరు శేఖర్, కొండల్ గౌడ్, కోలా జనార్ధన్, లింగేష్ యాదవ్, నగరగంటి శ్రీనివాస్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వరి నాటేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**- కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాల అందజేత - నియోజకవర్గాన్ని అన్నపూర్ణగా పిలవడానికి రైతన్న పాత్ర కీలకం**

మిర్యాలగూడ, జులై 22

ఆయనో ప్రజా ప్రతినిధి.. నిత్యం ప్రజలతో మమేకమవుతూ బిజీగా ఉంటారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయన తన మూలాలను మాత్రం మర్చిపోలేదు. అధికార దర్పానికి దూరంగా ఆ ఎమ్మెల్యే.. వ్యవసాయ పొలంలో పనిచేస్తూ రైతు కూలీతో కలిసిపోయారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో వానాకాలం సీజన్ వరి నాట్లు జోరుగా సాగుతున్నాయి. రైతు కుటుంబంలో జన్మించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వ్యవసాయం అంటే మక్కువ.ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రజా కార్యక్రమాలకు హాజరవుతూ నియోజకవర్గ ప్రజలకు బత్తుల లక్ష్మారెడ్డి తలలో నాలుకల ఉంటారని స్థానిక ప్రజల నుంచి వస్తున్నా స్పందన అందుకు అనుగుణంగానే ప్రజా పాలనలో భాగంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామంలో రైతులతో కలిసి ట్రాక్టర్ తో దమ్ము చేసి మహిళలతో కలిసి నాట్లు వేసిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి.అనంతరం రైతులకు అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులతో కలిసి వ్యవసాయ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.. రైతన్నల కష్టాన్ని మనం రైతుగా మారినప్పుడే పూర్తిగా అర్థం అవుతుంది అని అన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్నపూర్ణగా పిలుస్తారు ఆ పేరు రావడానికి రైతన్నల పాత్ర కిలయం అని అన్నారు.మన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నుంచి రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు 500 బోనస్ ఇలా అనేక సంక్షేమ పథకాలులి అందిస్తూ రైతు ప్రభుత్వంగా రైతుల పక్షాన పనిచేస్తుంది అని అన్నారు.గత ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా కేవలం వందల ఎకరాలు ఉన్న భూసాములను ప్రభుత్వం ధనంతో పోషించింది అని అన్నారు.కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిన్నర లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మన జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరియు క్యాబినెట్ అందరూ ఏకాభిప్రాయంతో రాష్ట్రంలో రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు , బీసీ రిజర్వేషన్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇలా అనేక సంక్షేమాలను పేదలకు అందించింది అని అన్నారు..ప్రజా పాలన అందిస్తున్న మన ప్రజా ప్రభుత్వానికి మీ అందరి ఆశీర్వాదాలు ఉండాలి..



మన చేసిన సంక్షేమాలను ప్రజలకు వివరిస్తూ ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో నరేందర్, బిక్షం, శ్రీను రామయ్య, సత్యం, మురళి రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# సాధించిన ప్రగతికి విస్తృత ప్రచారం కల్పించాలి

**- ఏడాదిన్నరలో కొండంత చేశాం- గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నాం - అప్పుడు, ఇప్పుడు ఆ పార్టీది గోబెల్ ప్రచారమే**

**- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి**

హైద్రాబాద్, జులై 22

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏడాదిన్నర కాలంలో ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నప్పటికీ చేసిన మంచి పనులను సవివ రంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గోబెల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని కొనసా గిస్తూ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐ %డ% పిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికా రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నరలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతోచేసినప్పటికీ ఆశించిన రీతిలో ప్రజలకు వివరించలేకపోతున్నామని అన్నారు. ఇచ్చిన హామీలనే గాక ఇతర అంశాలలో ప్రజోపయోగపనులు చేపట్టామని , 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే ఇంత భారీ నియామకాలు చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణను అగ్రపథంలో నిలిపామన్నారు. ఇవేగాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదలకు సన్నబియ్యం, మహిళలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా పెంపు, రుణమాఫీ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, డైట్ ఛార్జీలు 40 శాతం పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పంపిణీ ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో చేశామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయలేనిది ఏడాదిన్నరలో చేసి చూపించాం. పది సంవత్సరాలలో పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆలోచన కూడా చేయలేదు. ఉన్న రేషన్ కార్డులలో పేర్లు కూడా నమోదు చేయలేదు. గత



పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల్లో పేరునమోదు కోసం ఎదురు చూస్తున్న 15 లక్షల మంది పేదల పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశాం. కొత్తగా 7 లక్షల రేషన్ కార్డులిచ్చాం. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం. ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నాకూడా పేదల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడడం లేదన్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసం బంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ జగన్ డిప్యూటీ డైరెక్టర్ మధు, పాల్గొన్నారు.

## వరద కాలువకు నీళ్లు విడుదల చేయాలి అని రైతుల ధర్నా




కథలాపూర్,జులై 22

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో రైతులు ఆందోళన చేపట్టారు. కాళేశ్వరం నుండి నీరు విడుదల చేయకపోవడంతో వరద కాలువలోకి నీరు రాలేదని, ఎస్సారెస్పీ వరద కాలువను నమ్ముకొని రైతులు పంటలు సాగు చేస్తున్నారని, నీరు లేకపోవటంతో రైతులు పంటలు వేసుకోలేకపోతున్నారన్నారు. వర్షాభావ పరిస్థితులు, వరద కాలువలో నీరు లేకపోవడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్డుపై బైఠాయించారు, వెంటనే కాళేశ్వరం నుండి నీటిని విడుదల చేసి వరద కాలువ లోకి నీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ రైతుల ధర్నాకు బీఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నారు. రోడుపై సుమారు రెండు గంటల పాటు దర్నా నిర్వహించగా ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి,ఆందొళన నిరసన తెలిపేందుకు వంటవార్పు నిర్వహించేందుకు ధర్నాలో పాల్గొన్న రైతుల నుండి విరాళాలు సేకరించి వంటావార్పుతో నిరసన తెలిపారు. తక్షణమే కాళేశ్వరం నీరును ఎస్సారెస్పీ వరద కాలువలో నింపాలని, లేకపోతే మరింత ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.విషయం తెలుసుకున్న పోలీసులు అలాగే స్థానిక తహసీల్దార్ హామీ మేరకు ఆందోళన విరమింపజేశారు.

# ముప్పై వేలు ఇచ్చుకో- ఇల్లు కట్టుకో...

**- ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఇందిరమ్మ కమిటీ మెంబర్ల మామూళ్ల వసూళ్లు**

**- లేదంటే లిస్టులో పేరు ఉండదు మరొకరికి ఛాన్స్ - ఆందోళనలో నిరుపేద లబ్ధిదారులు**

నాగర్ కర్నూల్,జులై 22

పేద ప్రజలకు సొంత ఇంటి కల నెరవేర్చే ఇందిరమ్మ ఇంటి పథకం గ్రామ కమిటీలకు చేతివాటంగా మారింది. ముగ్గ పోయాలంటే 30,000 ఇవ్వాల్సిందేనంటూ లబ్ధిదారులను వేధిస్తున్న ఘటనలు తాడూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో చోటు చేసుకుంటున్నాయి.డబ్బులు ముట్ట చెప్పకపోతే ముగ్గులు పోసిదే లేదని ఆలస్యం చేస్తే లిస్టు నుండి పేరును తీసేసి మరొకరికి అవకాశం కల్పిస్తామని చెబుతున్నారు.దీంతో చేసేది ఏమీ లేక పేదలు అనేకమంది గ్రామ కమిటీ మెంబర్లకు మామూలు ఇచ్చి తమ పేరును పదిలం చేసుకుంటున్నారు. లిస్టులో పేరు రానివారు ఇలా అవస్థలు పడుతుండగా,పేర్లు వచ్చినవారు ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చును చూసి ఆందోళనకు గురవుతున్నారు.పునాది నుండి మొదలుకొని రూపు లేవల్ వరకు రెండు పడకల గదులకు 10,నుంచి 15 లక్షలు ఖర్చు అయ్యే అవకాశం ఉంది.ఒక ఇంటికి ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షలు ఏ మూలకు సరిపోవని వారు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఒకో నియోజకవర్గానికి 3,500 ఇండ్లు నిర్మాణం చేసి పేదల సొంతింటి కల నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తల చేత గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసింది.ఈ కమిటీలలో అధిక శాతం పైరవీకారులు కాంగ్రెస్ కార్యకర్తలే ఉన్నారు.వీరు తయారు చేసిన లిస్టుల్లో ఎక్కువ శాతం అధికార పార్టీకి చెందినవారు. ఇదివరకే ఇండ్ల





స్థలం కలిగిన వారిని ఎంపిక చేశారు.వాస్తవంగా ఇండ్లు లేని వారిని ఎంపిక చేసి పక్క ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యం. గ్రామాలలో లబ్ధిదారుల ఎంపిక మొదలుకొని లిస్టు బయటకు వచ్చే వరకు ఇందిరమ్మ గ్రామ కమిటీలదే ఇష్టరాజ్యంగా మారింది.తాము చెప్పిందే వేదం వారికి నచ్చిన వారికి ఇండ్లను మంజూరు చేస్తుండడం గర్వించదగ్గ విషయం.గత పది ఏళ్లలో అధికారంలో ఉన్న బి .ఆర్ .ఎస్ కాంగ్రెస్ కార్యకర్తల పట్ల వివక్ష చూపారని ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ వారికే ఇండ్లు మంజూరు చేస్తామని బహిరంగంగానే చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిబంధనలకు వ్యతిరేకంగా ఇల్లు మంజూరు చేస్తూ ఇతరులకు అనేక నిబంధనలు పెట్టి పేదలసొంత ఇంటికి దూరంగా ఉంచుతున్నారనీ ఈ మామూళ్ల ముఠా నుండి తమను రక్షించాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# వాళ్లిద్దరూ నటనలో మాస్టర్స్

షరతుల చిట్టా విప్పి సందీప్‌రెడ్డి వంగా ఆగ్రహానికి గురై 'స్పిరిట్' అవకాశాన్ని చేజార్చుకున్న బాలీవుడ్ భామ దీపికా పదుకొనే.. రీసెంట్‌గా అల్లు అర్జున్, అట్లీ సినిమాకు సైన్ చేసింది. దాంతో ఒకచోట పోగొట్టుకున్న అవకాశం మరోచోట దక్కినట్టయ్యింది ఈ అందాలభామకు. 'కల్కి 2898ఏడీ'లో ప్రభాస్.. అట్లీ సినిమాతో బన్నీ.. ప్రస్తుతానికి టాలీవుడ్‌కి చెందిన ఇద్దరు అగ్రహీరోలు కవర్ అయిపోయారు. అయితే.. దీపికా తీరు చూస్తుంటే వీరిద్దరితో ఆగేలా లేదు. టాలీవుడ్ అంతా కవర్ చేసేందుకు ప్రణాళికలే రచిస్తున్నట్టుంది ఈ బెంగళూరు భామ.



# జాలీగా షికారు..

## రాయ్ లక్ష్మి ఇంతకీ ఎక్కడికెళ్లిందో తెలుసా..?

కన్నడ నుంచి తెలుగులోకి ఎంట్రీ ఇచ్చి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో ఒకరు రాయ్ లక్ష్మి. కాంచనమాల కేబుల్ టీవీ మూవీతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో సినిమాలు చేస్తూ ఫాలోవర్లను పెంచుకున్న ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుందని తెలిసిందే.

## తల్లి సమాధి వద్ద నివాళులు అర్పించి

# భావోద్వేగానికి గురైన మంచు లక్ష్మీ




మోహన్ బాబు ముద్దులు కూతురు మంచు లక్ష్మీ తన తల్లి సమాధిని దర్శించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఈ వీడియో చూసిన చాలా మందికి ఒక డౌట్ రావచ్చు.. మోహన్ బాబు భార్య నిర్మలాదేవి బ్రతికే ఉన్నారు కదా? మరి లక్ష్మీ తల్లి సమాధి వద్ద నివాళులు అర్పించడం ఏంటని, చాలా మందికి డౌట్ రావచ్చు. ఇది సహజమే. కానీ చాలా మందికి తెలియని నిజం ఏంటంటే మోహన్ బాబుకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య పేరు విద్యాదేవి కాగా, ఆమెకే మంచు విష్ణు, మంచు లక్ష్మీలు పుట్టారు. విద్యాదేవి అనారోగ్యంతో మరణించాక, మోహన్ బాబు విద్యా దేవి చెల్లెలైన నిర్మలాదేవిని వివాహం చేసుకున్నారు. ఆమెకు పుట్టినవాడే మంచు మనోజ్. మోహన్ బాబు ముగ్గురు పిల్లలను ఒకేలా ప్రేమిస్తూ, సమానంగా పెంచారు. నిర్మలాదేవి కూడా విద్యాదేవి పిల్లల్ని తన కన్నబిడ్డలుగా చూసుకుంది. మనోజ్ పుట్టిన తర్వాత కూడా లక్ష్మీ, విష్ణువులపై ప్రేమ తగ్గకుండా, తల్లిగా మారి వారిని పెంచి పెద్ద చేసింది. అందుకే చాలామందికి వీరంతా ఒకే తల్లికి పుట్టారన్న అభిప్రాయం కలుగుతుంది. అయితే ఇటీవల వచ్చిన విభేదాలతో వాస్తవాలు బయటపడ్డాయి. మంచు విష్ణు –మంచు మనోజ్ మధ్య తలెత్తిన విభేదాల విషయంలో లక్ష్మీ మాత్రం మనోజ్ పక్షాన నిలవడం గమనార్హం. సొంత తమ్ముడు విష్ణుని వ్యతిరేఖించి, మనోజ్‌కు అక్కగా పెళ్లి చేసి, ఆ బాధ్యతను తన భుజాల మీద వేసుకుంది. అయితే ఎంత ప్రేమ చూపించినా, కన్నతల్లి అంటే ప్రత్యేకతే. అందుకే అవకాశమొచ్చినప్పుడల్లా లక్ష్మీ..విద్యాదేవి సమాధిని దర్శించి, ఆమెకు నివాళులు అర్పిస్తూ ఉంటుంది.

## బైబై చెప్పిన రష్మీ గౌతమ్..

# టెన్షన్‌లో ఫ్యాన్స్

బుల్లితెరపై సందడి చేస్తున్న అందాల ముద్దుగుమ్మ రష్మీ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ భామ ప్రస్తుతం జబర్దస్త్‌తో పాటు శ్రీదేవి డ్రామా కంపెనీ షోలు చేస్తూ బిజీగా ఉంది. మరోవైపు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ అలరిస్తూ ఉంటుంది. తన ఫోటోలు, రీల్స్ ద్వారా అభిమానులను అలరిస్తూ వస్తుంది. ఇక ఆమెకు జంతువులపై ఉండే ప్రేమ అందరికీ తెలిసిందే. ఎంతోమంది ఆమెను జంతు ప్రేమికురాలిగా అభినందిస్తున్నారు. అయితే ఇప్పుడు రష్మి ఊహించని నిర్ణయం తీసుకుంది. తన సోషల్ మీడియా అకౌంట్స్‌కి నెల రోజులపాటు బ్రేక్ ఇవ్వనుందని ప్రకటించింది. దీనిని ఆమె డిజిటల్ డీటాక్స్‌గా పేర్కొంది. ఈ మేరకు ఆమె ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ భావోద్వేగపూరితమైన మెసేజ్‌ను పంచుకుంది."ఇప్పటి పరిస్థితుల్లో వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నా. కొన్ని విషయాల్లో సోషల్ మీడియా ప్రభావం ఎంతో ఉంది. ఇది మన ఆలోచనలపై, మనస్థితిపై తీవ్రంగా ప్రభావం చూపుతోంది. అందుకే నెలరోజుల పాటు పూర్తి విరామం తీసుకుంటున్నా.. నేను మరింత బలంగా తిరిగి వస్తానని మీకు వాగ్దానం చేస్తున్నా," అంటూ రష్మి పేర్కొంది. ఆమె చెప్పిన విషయాలు అభిమానులను ఎంతో భావోద్వేగానికి గురిచేశాయి. నువ్వు బలంగా తిరిగి రావాలి , "నిన్ను మిస్ అవుతాం అంటూ నెటిజన్స్ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. సోషల్ డీటాక్స్ అనేది సామాజిక మాధ్యమాల ప్రభావం నుండి కొంతకాలం దూరంగా ఉండే ప్రక్రియ. రోజువారీ జీవితంలో ఫోన్లు, సోషల్ మీడియా ఎక్కువగా వాడటం వల్ల మానసిక ఒత్తిడి, ఆందోళన పెరుగుతోంది. దీన్ని తగ్గించేందుకు కొన్ని రోజులు సోషల్ మీడియా నుంచి విరామం తీసుకోవడం వల్ల మనస్సు ప్రశాంతంగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇప్పుడు రష్మి గౌతమ్ అదే దిశగా ఒక అడుగు వేసింది. ఆమె ఈ సమయంలో పూర్తిగా వ్యక్తిగత జీవితం మీద దృష్టి పెట్టాలని భావిస్తోంది. ప్రస్తుతం ఆమె ఈటీవీలో ప్రసారమయ్యే జబర్దస్త్, శ్రీదేవి డ్రామా కంపెనీ కార్యక్రమాలకు యాంకర్‌గా కొనసాగుతోంది. ఈ గ్యాప్ తర్వాత మరింత శక్తివంతంగా తిరిగి రావాలని ఆమె కోరుకుంటోంది.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

తేదీ : 23-07-25,బుధవారం
తొవ్వ
www.thovva "e"paper.com

# మహాకవి దాశరధి ని పట్టించుకోని ప్రభుత్వం ...

**పుట్టినగడ్డ వైపు చూడని అధికారులు ప్రజాప్రతినిధులు**

**తెలంగాణ రాష్ట్రం లో ఎక్కడ కూడా దాశరథి విగ్రహం లేకపోవడం శోచనీయం**

**తన స్వగ్రామంలో గ్రామ ప్రజలు చందలు వేసుకొని విగ్రహం ఏర్పాటు చేసుకోవడం జరిగింది**

**కానీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం జిల్లా ప్రజలు అసమానం వ్యక్తం చేస్తున్నాం**





తొవ్వ ,ప్రతినిధి ,జులై 22:
మహాకవి దాశరధి శత జయంతి వేల ,అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం శోచనీయం మహాకవి దాశరధి నిజం నిరంకుశ పాలనకు చరమగీతం పాడి తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్నిధార తో తుడిచి నిజాం రాజులను ధిక్కారాన్ని ఎదిరించిన మహాకవి అయన ప్రేరణ తోనే తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఉషోదయం పొందిన అయన పుట్టిన గడ్డ మహాబుబాబాద్ జిల్లా లో ఎక్కడ అయన శత జయంతి వేడుకలు జరుగలేదు ఒక చిన్న గూడూరు గ్రామంలో శత జయంతి పేరా కొంత మంది నాయకులు మొక్కుబడిగా దండలు వేసి నివాళులు అర్పించారు కానీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం జిల్లా ప్రజలు అసమానం వ్యక్తం చేస్తున్నారు,తెలంగాణ రాష్ట్రం లో ఎక్కడ కూడా దాశరథి విగ్రహం లేకపోవడం శోచనీయం

**దాశరధి ప్రస్థానం ...**
తెలంగాణ నిజం నిరంకుశ పాలనకు చరమగీతం పాడి తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్నిధార తో తుడిచి నిజాం నిరంకుశ ధిక్కారాన్ని ఎదిరించిన మహాకవి అయన ప్రేరణ తోనే తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఉషోదయం పొందిన అయన పుట్టిన గడ్డ మహాబుబాబాద్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో కవులు జన్మించడం తెలంగాణ రాష్ట్ర ప్రజాలు అదృష్టం గా భావించాలని పెత్తందార్లు ఆగడాలను అరికట్టడానికి అనేక,పద్యాల,కవితల.పాటల,రూపంలో,ప్రజాలను,చేతన్యం చేయాడం జరిగింది నిజాం రాజులను ఎదిరించి జెలు జివితం గడిపాడు జెలు గోడలపై నా తెలంగాణ కోటి రత్నాల వీణ అని ప్రపంచానికి చాటి,చెప్పిన,మహొన్నత,వ్యక్తి దాశరథి అని అనేక చలనచిత్రాలు సినీ గేయాలు కూడా,ప్రాసాదని,తన,గేయాలు రచనలతో,యావత్ తెలంగాణ ప్రజాలు గుండెల్లో నిలిచిపోయదని తన రచనల స్పూర్తి,తోనే,తెలంగాణ, రాష్ట్రం సాధించమని నాయకులు తెలిపారు .

**దాశరధి జయంతి వేడుక**
జయంతిని పురస్కరించుకొని చిన్నగుడురు అదికారులు ఎమ్మార్వో, సంపత్,ఎంపిడివో.యాకయ్య కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ బ్లాక్ అద్యక్షులు గునిగంటి కమాలాకర్ చిన్నగుడురు మండల సినియార్ నాయకులు రావులు రాంరెడ్డి మారబోయినా, వేంకటేశ్వర్లు, సిపిఎం,నాయకులు,గునిగటి మెహన్,తెలంగాణ జాగృతి నాయకులు గందసిరి వేణు,బోమ్మ వెంకట్, తెలంగాణ విద్యార్ధి ఉద్యమ కారులు చిత్తారి సోమన్న, క్రీష్టరేడ్డి, శాగంటి సందీప్, రాజు,కీరణ్,శ్యామ్,బోరోజు,లింగన్న,నరేష్, చిన్నగుడురు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, గందసిరి ఉపేందర్,సాంస్కృతిక కళా బృందం చే దాశరధి రచించిన పాటలు పాడడం జరిగింది గ్రామ ప్రజలు తధీతరులు పాల్గొన్నారు

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులకు విద్యుత్‌షాక్



తొవ్వ ,ప్రతినిధి జులై 23:
జిల్లా కేంద్రంలోని పత్తిపాక గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలుర ) కేంద్రంలో 3 గురు విద్యార్థులకు విద్యుత్ ఘాతానికి గురైన ఘటన మంగళవారం జరిగింది , ఘటన వివరాలు ప్రత్యక్షంగా వార్డెన్ తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం లంచ్ టైం పూర్తిఅయిన తర్వాత 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులు హేమంత్ , సాయిచరణ్. సిద్వార్థ లు పై అంతస్తు పైకి వెళ్లడం అక్కడే వున్నా ఇనుప రాడ్ ను ముట్టుకోవడం తో దానికి ఎర్త్ రావడం తో ఒకసారి గా భయానికి లోనై కిందికి పరుగుతీసి అక్కడే వున్నా వార్డెన్ , ఏ ఎన్ ఎం కు చెప్పడం తో హుటాహుటిన విద్యార్థులను ఏరియా ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ అధికారులకతో ఏరియా ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి విద్యార్థులకు చికిత్స అందించారు . పలువురు జిల్లా అధికారులు విద్యార్థుల విషయం తెలుసుకొని ఆసుపత్రికి వచ్చి పరామర్శించారు .

# ఎంపీ ఆదేశాలతో విద్యార్థులను పరామర్శించిన ఎన్‌ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు

తొవ్వ ,ప్రతినిధి జులై 23:
జిల్లా కేంద్రంలోని పత్తిపాక గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలుర ) కేంద్రంలో 3 గురు విద్యార్థులకు విద్యుత్ ఘాతానికి గురైన ఘటన మీడియా ద్వారా సమాచారం తెలుసుకున్న ఎంపీ వెంటనే ఆసుపత్రి సిబ్బంధి తో ఫోన్ లో మాట్లాడి తన అనుచరులు ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు రియాజ్ అన్సారీ వెళ్లి పరామర్శించామని ఆదేశించడం తో వర్షంలో సైతంఏరియా ఆసుపత్రిలోని విద్యార్థులతో మాట్లాడి వారి యోగాక్షేమాలు తెలుసుకున్నారు హాస్టల్ వార్డెన్ ను వివరాలు అడిగి తెలుసుకొని



విద్యార్థుల విషయం ఆసుపత్రి లో వైద్యులు ఇస్తున్న వైద్యాన్ని ఎంపీ కి వివరించారు .

# ఏడాదిన్నరలో కొండంత చేశాం- గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నాం..

**సాధించిన ప్రగతికి విస్తృత ప్రచారం కల్పించాలి**

**అప్పుడు, ఇప్పుడు ఆ పార్టీది గ్లోబల్ ప్రచారమే**

**జిల్లా పౌరసంబంధాల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ..**

**రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,**



తొవ్వ ,ప్రతినిధి ,జులై 22:
గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏడాదిన్నర కాలంలో ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గ్లోబల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐ %ః% పిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నరలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతోచేసినప్పటికీ ఆశించిన రీతిలో ప్రజలకు వివరించలేకపోతున్నామని అన్నారు. ఇచ్చిన హామీలనే గాక ఇతర అంశాలలో ప్రజోపయోగపనులు చేపట్టామని , 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే ఇంత భారీ నియామకాలు చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణను అగ్రపథంలో నిలిపామన్నారు. ఇవేగాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదలకు సన్నబియ్యం, మహిళలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా పెంపు, రుణమాఫీ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, డైట్ ఛార్జీలు 40 శాతం పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పంపిణీ ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో చేశామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయలేనిది ఏడాదిన్నరలో చేసి చూపించామన్నారు. పది సంవత్సరాలలో పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆలోచన కూడా చేయలేదు. ఉన్న రేషన్ కార్డులలో పేర్లు కూడా నమోదు చేయలేదు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల్లో పేరునమోదు కోసం ఎదురు చూస్తున్న 15 లక్షల మంది పేదల పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశాం. కొత్తగా 7 లక్షల రేషన్ కార్డులిచ్చాం. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం. ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నాకూడా పేదల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడడం లేదన్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసంబంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ జగన్, డిప్యూటీ డైరెక్టర్ మధు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఐ.డి.ఓ.సి లోని పౌరసంబంధాల శాఖ కార్యాలయం నుంచి జిల్లా పౌర సంబంధా ల అధికారి పి.రాజేంద్రప్రసాద్, సిబ్బంది కె.రాముతో కలిసి పాల్గొన్నారు.




# మటన్ తిని ఒకరి మృతి.. ఏడుగురికి సీరియస్



తొవ్వ ,డెస్క్ ,జులై 20:
హైదరాబాద్ వనస్థలిపురంలో మటన్ తిని ఒకే కుటుంబానికి చెందిన 8మంది అస్వస్థతకు గురయ్యారు.వివరాల్లోకి వెళితే. స్థానిక ఆర్ టిసి కాలనీకి చెందిన ఆర్టీసీ కండక్టర్ శ్రీనివాస్ కుటుంబం ఆదివారం బోనాల సందర్భంగా మటన్ వండుకుని తిన్నారు.మిగిలిన దాన్ని ఫ్రిజ్ లో పెట్టారు. దాన్ని మంగళవారం తినడంతో ఫుడ్ పాయిజన్ అయింది. శ్రీనివాస్ అస్వస్థతతో చికిత్స పొందుతూ మరణించారు మిగతా ఏడుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు

# 42 శాతం బిసి రిజర్వేషన్ కు భాజపా వ్యతిరేకం ....

**రిజర్వేషన్లపై భాజపా ముసుగు బయటపడింది**

**రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**



తొవ్వ ,ప్రతినిధి జులై 22:
బిసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్. రేజర్వేషన్లు బరాబర్ అధికారికంగా అమలు చేస్తామని అన్నారు. రిజర్వేషన్లు పెంచుతూ 9వ షెడ్యూల్ లో చేర్చడం అసాధ్యమని అన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మరోసారి తన నిజస్వరూపం బయటపెట్టాడని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమేనని... గతంలో పక్క రాష్ట్రం తమిళనాడులో జరిగిందని అన్నారు. తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు రాజీనామా చేస్తే ..ఎందుకు రిజర్వేషన్లు అమలు కావో చూద్దామని అన్నారు మంత్రి పొన్నం. రాష్ట్రాల దగ్గర ప్రామాణికమైన సమాచారం ఉంటే, ఎంపెరికల్ డేటా ఉంటే ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చని.. సుప్రీంకోర్టు లో ఇందిరా సహనీ కేసులో స్పష్టంగా చెప్పారని అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసి కేబినెట్ ఆమోదం శాసన సభ ఆమోదం , గవర్నర్ ఆమోదంతో ఢిల్లీలో ఉందని అన్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని రిజర్వేషన్లు అధికారికంగా అమలు చేస్తామని అన్నారు. అనాడు మండల కమిషన్ తీసుకొస్తే కమండల్ అన్నది మీరేనని... మళ్ళీ మీ వక్ర బుద్ధిని, బీసీల పట్ల కుట్రను బయటపెట్టారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుపై ఫైర్ అయ్యారు పొన్నం. తెలంగాణలోని అన్ని బీసీ వర్గాలు, కుల సంఘాలు బీజేపీ నిజస్వరూపాన్ని గమనించి రిజర్వేషన్లు ప్రక్రియను కాపాడుకునే దానిలో ముందుండాలని కోరుతున్నానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పకుండా 9 వ షెడ్యూల్ లో చేర్చాల్సిందేనని డిమాండ్ చేశారు. గతంలో జనహిత అభియాన్ కేసులో %జుఔ% సందర్భంగా స్పష్టంగా చెప్పిందని... %జుఔ% ఇచ్చినప్పుడు 50 శాతం రిజర్వేషన్ల స్లాబ్ ఎత్తివేశారని అన్నారు. సామాజిక న్యాయంతో కాంగ్రెస్ తోనే సాధ్యమని.. సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు పొన్నం. మా ముఖ్యమంత్రి రెడ్డి అయితే.. ఎస్సీ ఉప ముఖ్యమంత్రి, మా పీసీసీ అధ్యక్షుడు బీసీ ఉన్నారని అన్నారు. మా వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరిస్తున్నానని అన్నారు